364)నాట/అఠాణ

ప॥ కదిరినృసింహుడు కంభమున వెడలె । విదితముగా సేవించరో మునులు ॥

చ॥ ఫాలలోచనము భయద్రోగముఖము । జ్వాలమయ కేసరములను ।
కాలరౌద్రసంఘటితదంతములు । హేలాగతి ధరియించుక నిలిచె ॥

చ॥ ముడివడు బొమ్మలు ముంచిన వూర్పులు । గడగడనదరెటి కటములను ।
నిడుదనాలికెయు నిక్కుగర్ణములు । నడియాలపురూపై తా వెలసె ॥

చ॥ సకలాయుధములు సహస్రభుజములు । వికటనఖంబులు వెస బూని ।
వెకలియగుచు శ్రీవేంకటేశ్వరుడె । ప్రకటపుదుష్టుల భంజించె నిదివో ॥